31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 09 నవంబర్ 2025 పేజీలు : 8

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

◆టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 8 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శనివారం హిమంగూడలో మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి తన అనుచరులతో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లిం మత పెద్దను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పాటు పడుతుందని, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి

◆అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 8 :** సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ విధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ నాయకులు, కార్యకర్తలతో కలసి కేకు కట్ చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పురాణిపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మ్మెల్యే డా.సంజయ్ స్థానిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాలకు అత్యధిక నిధులు రూ.62.50 కోట్ల నిధులు మంజూరు చేశారని, రాయికల్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం,

2లో

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచి

◆రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి

◆అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

◆జగిత్యాలలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల నవంబర్ 8 :** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని, రేవంత్ రెడ్డి పాలన లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని యూపిఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమ నాయకుడిగా కేసిఆర్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పని చేసినా, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదన్నారు. రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ప్రజల్లో విశ్వాసం నింపి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. అతి చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మహిళలకు ఏవిధమైన ఆంక్షలు లేకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని, నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు సిలిండర్ 500లకే అందిస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తే, రేవంత్ రెడ్డి గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో 75 శాతం ప్రజలు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. దశాబ్ద కాలంగా కనుమరుగైన గృహ నిర్మాణ సంస్థకు జీవం పోశారని, సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తు న్నారని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా సామాజిక వెనకబాటుతనానికి గురి అవుతున్న రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంగా బీసీలకు రిజర్వే షన్ల కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి, రిజర్వేషన్ అమలు కోసం కృషి చేశారన్నారు. రైతులకు రైతు భరోసా అందిస్తూ, పంటలకు మద్దతు ధర, బోనస్ కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని, మొక్కజొన్న క్వింటాల్ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయక పోయినా,రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అర్హులకు రేషన్ కార్డులు అందిస్తూ, సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరూ ముందుకు సాగాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలి

◆ప్రజా జీవితంలో బురద జల్లే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది

◆జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 8 :** నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని, ప్రజా జీవితంలో బురద జల్లే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మోతె రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ 73 ఏళ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే అయిన తన పై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి ఆరోపణలు అర్థరహితమని,ఆది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.జగిత్యాలలో తనకు అన్ని వర్గాల స్నేహితులు ఉన్నారని, వ్యాపారవేత్తలు కూడా ఉన్నారన్నారు. ప్రభుత్వ అస్తుల అన్యాక్రాంతం కావడంలో తన మద్దతు ఎప్పటికీ ఉండదని, తనపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ వివాద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంభానికి వెళ్లారని, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్ళి అల్పాహారం చేశారని గుర్తు చేశారు. తన పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నా నన్నారు.ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలని,చట్ట వ్యతిరేక విధానాలకు మద్దతు తనకు, తన కుటుంబానికి అవసరం లేదన్నారు. తన జీవితం

2లో

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 08 :** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని మరియు సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరుతున్నాయని అందుకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు & వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్ "డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జన్మదినోత్సవ వేడుకలకు హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విధారంగంలో సంస్కరణలకు మారుపేరు అల్ఫోర్స్ అని ప్రశంసిస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తున్నదని మరియు వివిధ రంగాలలో చాలా ప్రశంసనీయమైన అభివృద్ధి నమోదు చేస్తున్నదని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇతర రాష్ట్రాలకు దీటుగా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి సామర్థ్యంలో తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో క్రీడారంగంలో పై చేయి సాధిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ వివిధ విద్యా సంస్థలను ముఖ్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పడం చాలా గొప్ప విషయమని చెప్పారు.అన్ని శాఖల వారిని చక్కగా సమన్వయ పరుస్తూ పనులను యుద్ధ

2లో

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి,నవంబర్ 8 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం రేవంత్ రెడ్డి అని ధర్మపురి కాంగ్రెస్ నాయకులు అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలు శనివారం నంది చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అంతకుముందు ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి పేరిట ప్రత్యేక పూజలు అర్చన చేశారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సీఎంగా గతంలో ఎన్నడు లేని విధంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.అబ్ధిదారులు అట్టి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్, నాయకులు కుంట సుధాకర్ సింహారాజు ప్రసాద్, రందేవి మోగిలి,సుముక్,పసుపును శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్



**చురకలు విలేకరి, కోరుట్ల నవంబర్ 8 :** భారతదేశ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 15న అన్ని కోర్టుల్లో ప్రత్యేక లోక్ ఆదాలత్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కసుల్ల పానని మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులను పరస్పర అవగా వానతో రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ కోరుట్ల కొ రు పరిధిలో ఉన్న కక్షిదారులు అందరు నవంబర్ 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని,తమ రాజీ కుదుర్చు కొనదగిన కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.ఈ లోక్ అదాలత్ లో కుదిరిన రాజీ తీర్పులు తుది నిర్ణయాలుగా పరిగణించబడతాయని, వాటిపై అప్పీల్ చేసే అవకాశం ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్,ట్రెజరర్ చింతకింది ప్రేమ్, ఏజీపీ గోనే రాజేష్ ఖన్నా, స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదశివ రాజు,చాప వందన,మీడియేటర్లు రమణమూర్తి, సత్యార్థ ప్రకాష్, సి.ఎస్.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**క్రీడలు, పరిశ్రమలు, సాంకేతికత అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రజాపాలనతో ప్రజల మన్ననలు పొందారని, గురుకుల విద్యారులకు 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. జగిత్యాల అభివృదిలో సహకారం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల నియోజకవర్గం ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కొత్త ప్రతాప్, గంగాధర్, బాలే శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**తెరచిన పుస్తకమని జగిత్యాల ప్రజలందరికీ తెలుసునన్నారు.ఏ విషయంలోనైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తానని,అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాలకు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు చేయించానని.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పుగా వచ్చిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాలకు రూ.50 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తంగా 62.50 లక్షల కోట్లు, రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పడం వారి అవగాహన లోపమని, జగిత్యాల అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని, ప్రజల డబ్బు ప్రజలకు అందించే విధంగా కృషి చేయటం ప్రజా ప్రతినిధులు బాధ్యత అని, నిధులు తెస్తే ఓర్వలేకనే జగిత్యాల అభివృద్ధికి అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారన్నారు.కేంద్రీయ విద్యాలయం, జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితర ప్రతిపాదనలు ఎంపీ అర్వింద్ దృష్టికి తన వంతు బాధ్యత తీసుకెళ్లానన్నారు. కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని, రాజకీయాల్లో విలువలు ప్రధానమని, నష్ట పరిహారం చెల్లించి యావర్ రోడ్డు విస్తరణ చేయటం తన ప్రధాన అతి ముఖ్యమైన లక్ష్యమని, పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా, జగిత్యాల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. జగిత్యాల ప్రజలు చైతన్య వంతులు వారికి అన్ని తెలుసునని, 138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్, బాలకృష్ణ బార్ స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే ఆ సముదాయాల పై తగుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్య, చెట్పల్లి సుధాకర్, ముస్కు నారాయణ రెడ్డి, కుసరి అనిల్, దుమాట రాజ్ కుమార్, బద్దం జగన్, పంబాల రాము,శ్రీనివాస్, తిరుమలయ్య, బోడ్ల జగదీష్, అహమ్మద్, కోరే గంగమల్లు, రామ్మోహన్ రావు, గుర్రం రాము. క్యాదసు నవీన్, కూతురు శేఖర్, అరుముల్ల పవన్, దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్, అనంగ రాజేందర్, రామకృష్ణ రెడ్డి, శరత్ రావు, రంగు మహేష్, శ్రీరామ్ భిక్షపతి, ప్రవీణ్ రావు, గౌస్, వంశీబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ దేవాలయం కూల్చడం సరికాదు

### -ఎంపీ వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 8 :** పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖని పట్టణంలో సుమారు 48 మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, పెదపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధ్వంసం భక్తుల మనోభావాలను దెబ్బ తీయడం కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను పూర్తిగా అవమానపరిచిందని పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాలను పరిగణనలోకి తీసుకోకుండా, సంప్రదాయంగా పూజించబడుతున్న దేవాలయాలను ధ్వంసం చేయడం అన్యాయమని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని అభ్యర్థించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తానని తెలిపారు.గోదావరిఖని ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే స్పందించి, దోషులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## వుదురుకోట రాజయ్య చూపు సజీవం



### -క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 8 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన వుదురు కోట రాజయ్య శివైక్యం చెందగా, ఆయన కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు.రాజయ్య నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి , లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి గారికి సమాచారం అందించారు.వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి సమన్వయంతో టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కమాన్‌పూర్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్,సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వుదురుకోట రాజయ్య కుటుంబం చేసిన నేత్రదానం గొప్ప సేవ.మనిషి ఈ లోకాన్ని విడిచిపోయినా,తన చూపుతో ఇంకొకరి జీవితంలో వెలుగు నింపడం చాలా మానవతా విలువలతో కూడిన నిర్ణయం తీసుకొని అందరికీ ఆదర్శం నిలిచారు అని అన్నారు.లయన్స్ క్లబ్ సభ్యులు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజయ్య గారి కుటుంబ సభ్యులు లక్ష్మి,నర్సయ్య రాధ,సంపత్ వనిత, రాణి సతీష్ మరియు బంధువులకు ధన్యవాదాలు తెలుపుతూ, నేత్రదానం పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



**మొదటి పేజీ తరువాయి...**ప్రాతిపదికన పూర్తి చేస్తూ సకాలంలో అందరికీ అభివృద్ధి ఫలాలు అందే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొనియాడారు. యువతకు పెద్దపీట వేస్తూ మరియు వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మరోసారి చాలా స్ఫూర్తిదాయకమైనదని. ఈ విధంగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకెళ్తున్నానని ప్రధానంగా ప్రాథమిక అవసరాలను తీర్చిదిద్దుతూ దీక్షషిగా నిలుస్తున్నదని చెప్పారు.వేడుకలలో భాగంగా కేక్ ను కట్ చేసి వారి అద్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పలు కార్యక్రమాల గురించి సంక్షిప్తంగా తెలిపి అన్ని కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలోని చాలా చక్కగా అమలవుతున్నాయని దానికి ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ మరియు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 గ్రాముల గంజాయి పట్టివేత

**చురకలు విలేకరి, కోరుట్ల, నవంబర్ 8 :** ఐలాపూర్ నుండి కోరుట్ల పట్టణానికి గంజాయి అమ్ముడానికి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల ఎస్సై చిరంజీవి సిబ్బందితో కలిసి, ఇద్దరు వీఆర్ ఏల సమక్షంలో కోరుట్ల ఐలాపూర్ రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన నల్ల విశాల్ అనే వ్యక్తి స్కూటీపై కోరుట్ల వైపు వస్తుండగా అతన్ని ఆసి తనిఖీ చేయగా, వాహనంలో 100 గ్రాముల గంజాయి లభ్యమైంది నల్ల విశాలు ఇద్దరు వీఆర్ ఏల సమక్షంలో అదుపులోకి తీసుకొని, అతని వాహనంతోపాటు గంజాయిని పంచుల సమక్షంలో గంజాయిని సీజ్ చేశారు. ఈ ఘటనపై గంజాయి అమ్మిన పరారీలో ఉన్న మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# గోదావరి మహా హారతికి ఏర్పాట్లు

## -వివిధ పీఠాధిపతులతో ఏటా మహా హారతి

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

గోదావరి జీవనది కేంద్ర బిందువుగా, సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవనాన్ని పునర్మించడమే ధ్యేయంగా దక్షిణ కాశీగా పేరొందిన గోదావరి తీరస్థ ధర్మపురి క్షేత్రంలో ఈనెల 9వతేదీ ఆదివారం రాత్రి గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గోదావరి హారతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో,పరందామా శ్రమ స్వామి పరబ్రహ్మ నందగిరి స్వాముల వారు, చండీ ఉపాసకులు, పాలెం మనోహర శర్మ ప్రత్యక్ష భాగస్వామ్యంతో,బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు మార్గదర్శకత్వంలో...కార్యదర్శి దామెర రాం సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రపంచంలోని అతి పెద్ద నదులలో గోదావరి ఒకటి.గోదావరి జల సంపద ప్రపంచం లోని అత్యంత పొడవైన నైలునది కన్నా ఎక్కువ. గోదావరి సరాసరి పరిమాణం 4000 టిఎంసిలు.మహారాష్ట్ర లోని సహ్యాద్రి పర్వత శిఖరాలలో 1500 అడుగుల ఎత్తున పుట్టిన గోదావరి మహా రాష్ట్రలో 491 మైళ్ళు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 470మైళ్ళు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరుతున్నది.బాసర,ధర్మపురి, మంథని, కాళేశ్వరం,పర్ణశాల,భద్రాద్రి, ద్రాక్షా రామం దాటి,సాగరాన్ని సంగమిస్తుంది. గౌతమ మహర్షి తపస్సు చేత "గౌతమి"గా, గోహత్యా పాతకం పోగట్ట బడటం చేత "గోదావరి"గా పిలువబడే ఈ నది పార్శ్వ భూమియందు 100 ఏళ్ళు శాంతి సౌభాగ్యాలు అందించిన శాతవాహన సామ్రాజ్యం విలసిల్లింది. కాకతీయ, చాళుక్య సామ్రాజ్యాల ఏలుబడిలో వర్ధిల్లింది. గోదావరి పార్శ్వ భూమిలోనే తొలి మాట పుట్టింది. తెనుగు సాహిత్యం భారతికి నీరాజనా లెత్తింది. వ్యవసాయం, పాడి పంటలకు గోదారే ఆధారం. గోదావరి లేకుండా మన మనుగడ లేదు. సంస్కృతి లేదు. వికాసం లేనేలేదు. అందుకే పర్యావరణ సంరక్షణ నేపథ్యంలో గోదావరిని రక్షించు కోవాలనే దృఢ సంకల్ప కారణంగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని 2012 నవంబర్‌లో కార్తీక పూర్ణిమ రాత్రి మాజీ ముఖ్య మంత్రి, కేంద్రమంత్రి ఉమా భారతి, 2012లో విశాఖ శ్రీపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి, 2014లో ప్రస్తుత ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్, 2015లో గణపతి సచ్చితానంద సరస్వతీ స్వామి.2016లో హరిద్వార్ మహామండలేశ్వర కైలాసానంద స్వామీజీ, అమరావతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివస్వామి,2017లో శ్రీవాసుదేవానంద సరస్వతి స్వామి,శ్రీమాధవానంద సరస్వతి స్వామి సమక్షంలో నిర్వహించగా 2018లో, హిమాలయ మహా మండలే శ్వర ఉమాకాంత నందన స్వామీజీ భాగస్వామ్యంతో వైభవంగా నిర్వహించారు. 2019లో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి, ఉత్తరాఖండ్ సంపూర్ణానంద బ్రహ్మచారి మహారాజ్ స్వామి, 2020లో కోవిడ్ కారణంగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిబంధనలకు లోబడి చండీ ఉపాసకులు పాలెం మనోహర శర్మ సమక్షంలో నిర్వహించారు. 2021లో తుని (ధర్మపురి శ్రీ మఠం) పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకా చార్య శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష భాగస్వామ్యంతో, చండీ ఉపాసకులు, పాలెం మనోహర శర్మ సమక్షంలో, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించారు.2022 నవంబర్ 21వ తేదీ పరందామాశ్రమ స్వామి పరబ్రహ్మ నందగిరి స్వాముల వారు, చండీ ఉపాసకులు,పాలెం మనోహర శర్మ ప్రత్యక్ష భాగస్వామ్యం తో, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో మహా హారతి నిర్వహించారు. 2023 నవంబర్ 28న ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోల్సానీ మురళీధర్ రావు మాత్రమే అనుచర గణ సమేతంగా నిర్వహించారు.2024లో...పూజ్యశ్రీ అతిథేశ్వరానంద పర్వత శ్రీ అద్వైత పీఠం,శ్రీలంక విశ్వహిందూ మహాసంఘ్ భారత్ కర కమలములచే,ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీ ధర్ రావు ఆధ్వర్యంలో, నిర్వహించారు. ప్రస్తుతం భాగ్యనగర్ భారతీపూర్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, మరియు భాగ్యనగర్ భారతీపూర్ దత్తగిరి ఆశ్రమం 1008 మహా మండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహరాజ్ ప్రత్యక్ష భాగస్వామ్యంతో ...గోదావరి తీరాన ఆదివారం సాయంత్రం 5గంటల నుంచి, గోదావరి మహా హారతి ప్రధాన కార్యదర్శి వీర గోపాల్,కార్యదర్శి దామెర రాం సుధాకర్,బల్గూరి సంతోష్ రావు, క్యాతం వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్,వి హెచ్ పి తెలంగాణ అధ్యక్షులు వీరన్నగారి సురేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు సంగి నర్సయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రముఖ యాజ్ఞికులు పౌరాణికులు పాలెపు భరత్ శర్మ అదిగా పండితులచే సంకల్పం,పుణ్యాహ వాచనం,నవగ్రహ హోమాలు, అభిషేకం,రుద్రాభిషేకం,సూక్త హోమాలు, రుద్ర హోమం, పూర్ణా హుతి తదితర క్రతువులు నిర్వహించ తలపెట్టిన,పోల్సాని మురళీ ధర్ రావు దంపతులు కర్తలుగా పాల్గొనే సాంప్ర దాయ కార్యక్రమాలకు ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర కన్వీనర్ దామెర రాం సుధాకర్ వివరించారు.




# ప్రభుత్వం క్రీడరంగానికి పెద్దపీట వేస్తుంది

## -క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి
## -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 8 :** ప్రభుత్వం క్రీడరంగానికి పెద్దపీట వేస్తుందని, క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణ గీతా విద్యాలయం మైదానంలో తెలంగాణ రాష్ట్ర మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో 2025-26 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, పైన్ ఆర్ట్స్ చాలా ముఖ్యమని,క్రీడలు ప్రోత్సహిం చడం ద్వారానే అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తామని. క్రీడాకారులు ఒలింపిక్స్ లో పథకం సాధించి రాష్ట్రా నికి దేశానికి గొప్ప పేరు తెచ్చే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకో వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకురావడంతో విద్య ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పనతో క్రీడలకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, జగిత్యాల నియోజకవర్గంలో క్రీడా మైదానాలు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్, డివైఎస్ వో రవి బాబు, రాజ్ కుమార్, పురుషోత్తం, అశోక్ రావు, శరత్ రావు, వేణు గోపాల్, మోహన్, వెంకటేష్, యం ఏ ఆరిఫ్, కొలగని సత్యం, తిరుమలయ్య, దుమాల రాజ్ కుమార్, కోటేశ్వర రావు, బిక్షపతి, శ్రీనివాస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ శాశ్వత సభ్యత్వం స్వీకరణ

**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 8 :** మెట్ పల్లి పట్టణంలోని కాశీబాగ్ హనుమాన్ దేవాలయ శాశ్వత సభ్యుడిగా బొమ్మల శంకర్ శనివారం సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.10వేల విరాళాన్ని ఆయన అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతుల లక్ష్మణ్, గుండా గణేష్, గంగోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## -కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు - జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, నవంబర్ 08 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నరసింహరావు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ఓటర్ల మనసులు గెలుచుకున్నాయి అని, ఆ ప్రభావం స్పష్టంగా ఓటు బ్యాంక్‌పై పడుతోందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని, విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు అందరికీ లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు.ఈ సారి ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం నవీన్ యాదవ్‌కు ఓటేస్తారని, ఆయన విజయం తథ్యమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ధీమా వ్యక్తం చేశారు.మంత్రి శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో షేక్ పేట్ 68,69,70 బూత్ లలో జరుగుతున్న ప్రచారానికి విశేష ప్రజా స్పందన లభిస్తోందని తెలిపారు.తనకు అప్పగించిన 68,69,70 వార్డులలో భారీ మెజారిటీతో గెలుపును సాధిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజల అభీష్టం కాంగ్రెస్ వైపే ఉందని, జూబ్లీహిల్స్‌లో పార్టీ జెండా ఎగరడం ఖాయమని జువ్వాడి నర్సింగరావు నమ్మకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నయీమ్, పసుల కృష్ణ ప్రసాద్, జాకీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్దశనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డీజన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.మండలపార్టీ నాయకుల తో కలిసికేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, కోటిలింగాల ఆలయ కమిటీ అధ్యక్షుడు పూదరి రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి గంద్ర శ్రీకాంత్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్,జూపాక ప్రవీణ్, గుమ్ముల వెంకటేష్,లకుమల్ల దేవయ్య,జితేందర్,సంతోష్,ప్రవీణ్, సంతోష్,హరీష్,నరేష్, మేడి మల్లేష్, రాయకోటు, ధావుల శశి, కాష శ్రీధర్, కస్తూరి హరి పాల్గొన్నారు.

# యువ ప్రతిభకు నాలుగు బంగారు పతకాలు



**చురకలు విలేకరి,ఎండపల్లి, నవంబర్ 8 :** ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన టీచర్ సిరిపురం మల్లయ్య కుమార్తె సిరిపురం అమరానంద అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది.శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండవ స్నాతకోత్సవంలో తెలుగు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఆమె నాలుగు బంగారు పతకాలు సాధించింది. స్నాతకోత్సవ వేడుకలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్వయంగా అమరానందకు బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బంధువులు, ఉపాధ్యాయ వర్గం ఆమెను అభినందించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 08 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ముం దుకు సాగుతున్నారు అని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ గత పది



సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించడమే కాకుండా, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది అని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించే ప్రక్రియలో భాగంగా కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు 3,500 ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. అందువల్ల పత్రాలు పొందినవారు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి అని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు ఏంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చిట్పల్లి రంజిత్ గుప్తా, పుప్పాల ప్రభాకర్, ఎతిరాజం నర్సయ్య, గోడికె రాములు, తేద్దు విజయ్, చిట్యాల లక్ష్మీనారాయణ, నవీన్, ఆయుబ్, నవీద్, సంఘ లింగం, సరికల్ల నరేష్, పుల్లూరు వెంకటేష్ గౌడ్, రాజోజి భూమయ్య, గడ్డం వెంకటేష్ గౌడ్, పోతగంటి శంకర్ గౌడ్, హరీష్, రాంచందర్ రావు, చిలువేరి విజయ్, నేమూరి భూమయ్య, పెండం సురేష్, మ్యాదరి లక్ష్మణ్, దువ్వాక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలయ్య కుటుంబానికి ఉపాధ్యాయుల చేయూత

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 8 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. ఈ సందర్భంగా నిరు పేద నేపథ్యం ఉన్న ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్టియూ ఉపాధ్యాయ సంఘం తమ వంతు ఆర్థిక సహాయం



కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మండల ఉపాధ్యాయులు రూ. 70వేల, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు రూ. 50 వేల, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్ష రూపాయలు. తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సిర్గంచ రవీందర్, పెగడపెల్లి, ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందె కిరణ్ కుమార్. గాలేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 8 :** మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి చేసిన కృషి మరువలేనిదని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఎర్రోళ్ల హనుమాన్, హఫీజ్,



రాజారెడ్డి, పిప్పర రాజేష్, రాంప్రసాద్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పూదారి సర్వాగౌడ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, మొహీమ్, షకీల్, శంకర్, నాగభూషణం, ఆడెపు రమణ, సత్యనారాయణ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 8 :** మెట్ పల్లి పట్టణంలోని 13వ వార్డు కిషన్ నగర్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని కిషన్నగర్



కాలనీని స్థానిక నాయకులతో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి స్థానికులు వినతిపత్రం అందించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ కాలనీల్లో గల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, కాలనీ సొసైటీ అధ్యక్షుడు తోట ప్రవీణ్, నాయకులు సంతోష్ రెడ్డి, తోట ప్రసాద్, సాంబారి శ్రీనివాస్, చంద్రగిరి రమేష్, శ్రీకాంత్, రమణాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, నవంబర్ 8 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి అధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలలో గత ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా చొరవ తీసుకొని అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల సన్న బియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రైతులకు సబ్సిడీ పరికరాలను, పంటకు గిట్టుబాటు ధర బోనస్ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనం అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు ఖమ్మం నాగరాజు, పుప్పాల శంకర్, సంధిల మల్లేష్, బన్నీ, ఏషాల రాజశేఖర్ రెడ్డి, పాకాల మహేష్ గౌడ్, అవుట్ల రాహుల్, దొమ్మాటి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 8 :** గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ వారి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఆలయాల్లో దొంగల భీభత్సం





**చురకలు విలేకరి, ఎండపల్లి, నవంబర్ 8 :** ఎండపల్లి మండలంలో దొంగలు రెచ్చిపోయారు. రాజారాంపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో, గొడిశాల పేటలోని చెన్న కేశవ ఆలయంలో శుక్రవారం రాత్రి సమయంలో హుండీ ఎత్తుకెళ్లిన దుండగులు చోరీకి పాల్పడ్డారు. శనివారం ఈ విషయాన్ని గమనించిన ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో దుండగులు హుండీతో పాటు సిసి కెమెరాను కూడా ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు రెండు ఘటనాస్థలాలకు చేరుకుని విచారణ ప్రారంభించారు.

# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం మరోవైపు

**-జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం**

**-సిఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండి పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 08 :** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ఒకవైపు సంక్షేమం మరో వైపు చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి బాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 58 వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్లో సి ఎం రేవంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వీట్లు ఒకరినొకరు పంచుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి బాల్ రెడ్డి అన్నారు.ప్రజల ఆధారాభిమానాలతో రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కాంగ్రెస్ పార్టీ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలోముఖ్యమంత్రి అయ్యారని ఆయన గుర్తు చేశారు.దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టని పంపా సీఎం ఆయూఆరోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోడ్డ రామచంద్రం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు వారు చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపడుతున్నారని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి రాజేశం,వంగ గిరిధర్ రెడ్డి,వంగ మల్లారెడ్డి,నంది కిషన్,అనవేణి రవీ,రఫీక్,సిరిపురం మహేందర్,బుచ్చి లింగి సతీష్‌గౌడ్ , ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల తిరుపతిరెడ్డి, మేడిపల్లి రవీందర్, పొన్నాల మల్లారెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్, పుల్లయ్యగారు పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, మూర్తి వెంకటేష్, ఇమామ్ బాయ్, సిరిపురం నరేందర్, గుడ్ల శ్రీనివాస్, సాయి ప్రేమ్, మామిళ్ల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

**-సంకటాలు తొలిగించే సంకష్ట హర చతుర్థి**

**-చతుర్థి పూజలందుకున్న గణపతి**

**-ఆలయంలో పండుగ వాతావరణం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 8 :** సంకటహర చతుర్థి పర్వదినమున పురస్కరించుకొని శని వారం గణ నాథుడు ఘనంగా పూజలందుకున్నాడు.భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.సంకటాలు తొలగించే సంకటహర చతుర్థి దీక్షతో భక్తులు పునీతులు అవుతున్నారు.కార్తీక మాసంలో వచ్చిన సంకటహర చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులతో శ్రీ విఘ్నేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. ప్రతి నెలలో ఒకసారి వచ్చే సంకటహర చతుర్థి పర్వదినం రోజున మంథనిలోని శ్రీ మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. రాత్రి చంద్రోదయం అనంతరం 8.41 గంటలకు చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులు చంద్రోదయం అనంతరం భోజనం చేస్తారు.మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది.కార్తీక మాసంలో వచ్చిన సంకట చతుర్థి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మహాగణపతిని దర్శించుకున్నారు. సంకటహర చతుర్థి పర్వదినం రోజున శ్రీ విఘ్నేశ్వర స్వామికి 121 మోదకుడు సమర్పించడం అలాగే దూర్వాలు సమర్పించడం ఎంతో శ్రేయస్కరం అని భక్తుల విశ్వాసం. ప్రతినిత్యం ముఖ్యంగా ప్రతి మంగళవారం ఎందరో భక్తులు ఆలయంలో మహా గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అనేక రకాల పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని ఆలయ పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము ప్రత్యేకంగా అలంకరించారు.

# వెలిచాల ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్,08 :** పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలను హైదరాబాదులో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాదులో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు 59వ జన్మదినం పురస్కరించుకొని రాజేందర్ రావ్ ప్రత్యేకంగా 59 కిలోల కేకు తెప్పించి పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణరావు చేత కేక్ కట్ చేయించి ఎమ్మెల్యేకు రాజేందర్రావు శాలువా పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు విజయ రమణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేదల పక్షపాతిగా వ్యవహరిస్తూ ప్రజల సేవలో తరిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నీతిగా నిజాయితీగా స్వచ్ఛందంగా పేదలకు అండగా నిలుస్తూ అత్యుత్తమ ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. పెద్దపెల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మాడల్ గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపెల్లి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో విలసిల్లుతూ పెద్దపెల్లి ప్రజలకు సేవలందిస్తూ మరింత మంచి పేరు తెచ్చుకోవాలని రాజేంద్ర రావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్జిఏఫ్ యు-19 గర్ల్ క్రికెట్ సెలక్షన్‌లో ఎంపికైన బత్తుల అక్షర



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 08 :** ఎస్జిఏఫ్ యు-19 గర్ల్ క్రికెట్ సెలక్షన్‌లో సిరిసిల్ల జిల్లాకు చెందిన బత్తుల అక్షర ఎంపికయ్యారు.శనివారం జరిగిన టువంటి ఉమ్మడి కరీంనగర్ -19 గర్ల్ క్రికెట్ సెలక్షన్‌లో సిరిసిల్ల జిల్లాకి చెందిన బత్తుల అక్షర బ్యాటింగ్ లో ప్రతిభని కనబరిచి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపిక అయినటువంటి క్రీడాకారిణి సిరిసిల్ల లో నిర్వహించిన 2024 సమ్మర్ క్యాంప్ తనకు ఎంతగానో ఉపయోగ పడింది అని కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆగం రావుకు జనరల్ సెక్రటరీ మురళిదర్ రావుకు మనోహర్ రావు కు మహేందర్ గౌడ్ కు సిరిసిల్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు లింగారెడ్డికి కోచ్ ప్రసాద్ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 8 :** పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాడూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన




**చురకలు విలేఖరి వీణవంక, నవంబర్ 08 :** మండలంలోని ఎలుబాక గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. లయన్స్ క్లబ్ కరీంనగర్, గోల్డెన్ శాతవాహన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ సిటీ స్కాన్ డయాగ్నస్టిక్ కరీంనగర్ వారి సహకారంతో శనివారం ఎలుబాక గ్రామంలో సుమారు 150 మందికి డయాబెటిస్, రక్తపోటు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. మితాహారం తినాలని, ఆకుకూరలు, కూరగాయల భోజనం చేయాలని, మద్యం సేవించరాదని, ప్రతీ రోజు యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తక్కువ ధరలో ఆరోగ్య పరీక్షలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్.గిరిధర్రావు, కార్యదర్శి నర్సింహారెడ్డి, కో ఆర్డినేటర్ ఎం.శంకర్, ఉపాధ్యక్షులు రాములు, డైరెక్టర్లు గంగాధర్, వెంకటస్వామి, వెంకటస్వామి, డయాగ్నటిక్ సెంటర్ ల్యాట్ నిర్వాహకులు వినయ్, రవి, జిల్లా మాజీ రైతుబంధు సభ్యులు ముత్యాల శంకర్యాదవ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు యం. భూమయ్య,మాజీ ఉపసర్పంచ్ రాజారాం, మాజీ సర్పంచ్ మాడ మధుసూదన్రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొయ్యడ జాన్, కాశి పాక లూక, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ రీతిలో సంకటహర చతుర్థి

**-ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**



**రామకిష్టయ్య సంగనభట్ల...**

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేషపూజ సాయం కాలం జరిపి,చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు.సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు.సంకట అంటే కష్టములు,ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు,కర్మిష్టులకు,సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని,సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని,అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు . గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని,శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు.అటువంటి గణపతి సంకటాలను దూరం చేసే వాడని సంకటహరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే.సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి.సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు,ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత**

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు.ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం,నిశి పూజ,చంద్రదర్శనా నంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం.ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి,సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు,జన్మరాహిత్యం,మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి.తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి,మానసిక,శారీరిక రుగ్మతలు, రుణ బాధలు,అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్షపూజలు,అభిషేకం, అష్టోత్తర అర్చనలు,నివేదన,హారతి, మంత్రపుష్పం,నీరాజన,తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం,భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు,గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం,భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం.సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**

శని వారం కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు జక్కు రవీందర్ , ధర్మకర్తల మండలి సభ్యులు , సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు మధు రామ శర్మ , కాకెరి గోపాల్ శర్మ , జనుమంచి రాములుశర్మ , అర్చకులు విశ్వనాథ శర్మ బొజ్జ సంతోష్ కుమార్ , బొజ్జ రాజగోపాల్ ద్యావళ్ల సాయికుమార్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**-చిందుకుల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 8 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. గురుకులంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిశీలించడానికి వెళ్లిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దార మధును ప్రిన్సిపాల్ గేటు వద్ద అడ్డుకుని, దురుసుగా ప్రవర్తించడాన్ని చిందుకుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు తీవ్రంగా ఖండించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని గడ్డం నాగరాజు ఆరోపించారు. దీనికి ఉదాహరణగా, అక్టోబర్ 29 న గురుకులం లోని ఓ విద్యార్థికి కరెంట్ షాక్ తగిలిన కీలక విషయాన్ని సైతం ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులకు తెలియకుండా దాచిపెట్టారని ఆయన వెల్లడించారు.విద్యార్థుల చదువు, ఆరోగ్యం,భద్రతలను పర్యవేక్షించడానికి వచ్చే నాయకులను అడ్డుకోవడం అంటే, ఇది కేవలం మర్యాద లేనిచర్య మాత్రమే కాదని,విద్యార్థుల సంక్షేమాన్ని అవమానించినట్లే అని అధ్యక్షుడు గడ్డం నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.టి జిపిఏ రాష్ట్ర నాయకులు దార మధు గత పదేళ్లుగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, జనరల్ గురుకులాల విద్యార్థుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని, అలాంటి మంచి నాయకుడిని అవమానించడం అంటే సామాజిక హితం కోరే వారిని అవమానించినట్లే' అని ఆయన స్పష్టం చేశారు.పరిస్థితి తీవ్రత దృష్ట్యా, సంబంధిత ఉన్నతాధికారులు,మంత్రి వెంటనే స్పందించి, ఆ ప్రిన్సిపాల్ పై తక్షణమే చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని చిందుకుల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజుడిమాండ్ చేశారు.

# ఏ.ఎల్.పీ. మైన్‌లో కార్మికులకు కౌన్సెలింగ్ కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 8 :** ఏ.ఎల్.పీ.మైన్‌లో జనవరి 2025 నుండి అక్టోబర్ 2025 వరకు 150 రోజుల కంటే తక్కువ మస్టర్ హాజరు ఉన్న ఉద్యోగుల కోసం కౌన్సెలింగ్ శనివారం కార్యక్రమం నిర్వహించబడింది.మొత్తం 320 మంది ఉద్యోగుల్లో 122 మంది హాజరయ్యారు .ప్రాజెక్ట్ అధికారి కె.జనార్ధన్ సమావేశంలో మాట్లాడుతూ కంపెనీ సర్క్యులర్ ప్రకారం హాజరు మెరుగు పరచడం మరియు ఉత్పాదకత పెంపు కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగులు క్రమం తప్పకుండా డ్యూటీలకు హాజరు కావాలని,కంపెనీ అన్ని రకాల సౌకర్యాలు, సంక్షేమ సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. ఉద్యోగుల క్రమశిక్షణతో కూడిన హాజరు మరియు కృషి వారికే కాకుండా కంపెనీ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.దూరప్రాంతాల నుండి విధులకు వస్తున్న ఉద్యోగులు పని ప్రదేశానికి సమీపంలో క్వార్టర్లు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని




తమ హాజరును మెరుగుపరచుకోవాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు. పెంచలయ్య (కాలరీ మేనేజర్), సంక్షేమ అధికారి ఎ. మధు, సాయి కృష్ణ (ఏఐటిసి బ్రాంచ్ కార్యదర్శి), గంగాధర్ పిట్ కార్యదర్శి), ఉత్తమ ఉద్యోగి మల్లేశ్, సుమన్, మరియు ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులకు తప్పని ఇబ్బందులు

**-మొన్నటి వరకు వర్షాలతో ప్రస్తుతం**

**వరి కోత యంత్రాలు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 08 :** వర్షాలతో మొన్నటి వరకు ఇబ్బందుల పాలైన రైతులకు ప్రస్తుతం వరి కోత యంత్రాలు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు.అధికారుల నియంత్రణ లేక వరి కోత యంత్రాల యజమానులు ఇష్టమైన రీతిలో వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.టూ విల్లర్ వరి కోత యంత్రానికి గంటకు రెండువేల నుంచి 2500 వరకు ఫోర్ వీల్లర్ వరి కోత యంత్రానికి 2600 నుండి 2800 వరకు, చైన్ మీషన్ వరికోత యంత్రానికి మూడువేల నుండి 3500 వరకు రైతుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఇదేమిటనీ ప్రశ్నిస్తే అది అంతే అని వరి కోత యంత్రలా యజమానులు అంటున్నారని రైతులు చెబుతున్నారు.గట్టిగా రైతులు ప్రశ్నిస్తే మాకు మరోచోట వరి చేను కోసేది ఉందని తప్పించుకుంటు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎటుపెట్టి రైతులే మధ్య నలిగిపోవుడూ అవుతుందని అధికార యంత్రాంగం వరికోత యంత్రాల యజమానులపై నియంత్రణ ఉండాలని రైతులు కోరుతున్నారు,ఇటీవల వరికోత యంత్రాల యజమానులు పెంచిన ధరలను వెంటనే నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ను రైతులు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 08 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి జన్మదిన వేడుకలను శనివారం రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఆయనతో పాటు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ పటేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 08 :** వీణవంక మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేశారు.సీఎం అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపేట కిషనన్న ఇక లేరు

**-గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నేత చొల్లేటి కిషన్ రెడ్డి**
**-పోతిరెడ్డిపేటలో ముగిసిన అంత్యక్రియలు**
**-వేలాదిగా తరలివచ్చిన మిత్రులు, ప్రజలు**
**-కిషన్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేటకు చెందిన ప్రముఖ బి ఆర్ ఎస్ నేత, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్చొల్లేటి కిషన్రెడ్డి శుక్ర వారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికం గా మృతి చెందారు. గ్రామంలో ఓ వివాహ మహోత్సవ బారాత్ కు హాజ రైన కిషన్ రెడ్డి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆయనకు తండ్రి రామ్ రెడ్డి, భార్య లావణ్య కుమారులు అభిషేక్ రెడ్డి, వివేక్ రెడ్డి ఉన్నారు. కిషన్ రెడ్డి తండ్రి చొల్లేటి రామ్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు. కిషన్ రెడ్డి సోదరుడు చొల్లేటి గోపాల్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్గా,తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్గా పనిచేసారు.మరోసోదరు డు యుగంధర్ రెడ్డి కూడా ఉన్నారు.

**అంచెలంచెలుగా ఎదిగిన కిషన్ రెడ్డి**

కిషన్ రెడ్డి విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఆసక్తి కలిగిఉండేవారు. అయన రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగారు. అయన మొదట గ్రామ సర్పంచిగా పనిచేసారు. అయన సతీమణి లావణ్య కూడా సర్పంచిగా పనిచేసారు. ప్రారంభంలో కిషన్ రెడ్డి అప్పటి ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డి ముఖ్య అనుచరునిగా ఉన్నారు.తదనంతరం 1994 నుండి 2004 వరకు అప్పటి ఎమ్మెల్యే ఇనుగాల పెద్దిరెడ్డి అనుచరుని గా పనిచేసారు.తదనంతరం కాంగ్రెస్ దిగ్గజం కేతిరి సుదర్శన్ రెడ్డి అనుచరుని గా పనిచేసారు.అలాగే మాజీ ఎంపీ సింగాపురం రాజేశ్వర్ రావుతో,మాజీ ఎంపీ, మాజీ మంత్రి కెప్టెన్వి. లక్ష్మీ కాంతరావుతో కూడా కిషన్ రెడ్డికి మంచి సంబంధాలున్నాయి.అప్పటి కమలాపూర్ ఎమ్మెల్యే, మంత్రి ముద్ద సాని దామోదర్ రెడ్డితో కూడా కిషన్ రెడ్డికి సంబంధాలుండేవి. సర్పంచిగా, రాజకీయనాయకునిగా గ్రామ అభివృద్ధికి కృషి చేసారు. అందరితోనూ మంచి సంబంధాలు ఉండేవి. అలాగే ఎస్సారె-స్పీ పరిధిలో స్థానిక నీటి వినియోగదారు ల సంఘం అధ్యక్షునిగా గెలిచి డిబిఎమ్ 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షునిగా, తదనంతరం ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుని గా పనిచేసారు.హుజురాబాద్ ప్రాంతం లో ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో పాటు డిస్ట్రిబ్యూటరీలు, మైనర్లు, సబ్ మైనర్ల అభివృద్ధికి మరమ్మత్తులకు, ఆయకట్టు రైతాంగానికి సాగు నీరు అందించేందు కు విశేష కృషి చేసారు.కాంట్రాక్టర్గా, బిల్డర్గా కూడా రాణించారు. హుజురా బాద్ క్లబ్ లో క్రియాశీల సభ్యునిగా వ్యవహరించారు. ఏ కార్యక్రమాన్నైనా అందరితో కలుపుని నిర్వహించేవారు.

**నివాళులర్పించిన కెప్టెన్**

చొల్లేటి కిషన్ రెడ్డి ఇక లేరన్న వార్త స్థానిక సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో శుక్రవారం రాత్రి నుండే పెద్ద ఎత్తున ప్రజలు, మిత్రులు, గ్రామస్తులు ఆయన నివాసానికి చేరుకున్నారు.కిషన్ రెడ్డి మృత దేహానికి నివాళులర్పించి అయన కుటుంబాన్ని ఓదార్చారు.మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు దంపతులు, కాంగ్రెస్ నేత ప్రణవ్ తండ్రి వొడితల శ్రీనివాస రావు,మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ వొడితల కిషన్ రావు మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య తదితరులు నివాళులర్పించి కిషన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.జూబ్లీహిల్స్ ప్రచారం లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కిషన్ రెడ్డి మృతికి సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. త్వరలోనే వారి కుటుంబాన్ని పరామర్శి స్తానని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు,కాంగ్రెస్ నేత ప్రణవ్, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధికా శ్రీనివాస్ వ్యాపారవేత్తలు కళ్లెపు మోహన్ రావు,వర్దినేని రవీందర్ రావు,చొక్కారావు నర్సయ్య,పేరాల రవీందర్ రావు,నామ (మనీషా)లక్ష్మణ్ రావు,శ్రీనివాసరావు తదితరులు కిషన్ రెడ్డి, మృతికి సంతాపం తెలిపారు. హుజురాబాద్ క్లబ్ అధ్యక్షులు తుమ్మల శ్రీరామ్ రెడ్డి,కార్యదర్శి పెండెం శ్రీనివా స రావు కిషన్ రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. క్లబ్ ఒక మంచి సభ్యుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు.

**కన్నీటి సంద్రమైన పోతిరెడ్డిపేట**

అందరిని ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో పలకరించే చొల్లేటి కిషన్ రెడ్డి ఆకస్మిక మరణంతో అయన స్వగ్రామం కన్నీటి సంద్రమైంది. వందలాదిగా సిర్సపల్లి పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి గ్రామాల నుండి కిషన్ రెడ్డిని కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, కిషన్ రెడ్డికి నివాళులర్పించారు. అయన అంతిమ యాత్రకు వేలాదిగా జనం తరలివచ్చారు. డప్పు చప్పుళ్లతో నృత్యాలతో అంతిమ యాత్ర సాగింది. కన్నీటి అశ్రునయనాల మధ్య కిషన్ రెడ్డి అంతిమ యాత్ర సాగింది. కిషన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలోనే అంత్య క్రియలు జరిగాయి.కుటుంబ సభ్యులు, కుమారు లు గుండెలవిసేలా రోదించిన తీరు పలువురిని కంట తడి పెట్టించింది. ప్రతిరోజూ కిషనన్న ఎక్కడో ఒక చోట కలిసేవారని,పిల్లలు పెద్దలు అన్న తేడా లేకుండా పలకరించేవారని గ్రామస్తుల తో పాటు అయన నివాసముండే హుజురాబాద్ విద్యానగర్ వాసులు గుర్తు చేసుకున్నారు. అయన ఇలా ఒక్కసారిగా అందరిని విడిచి వెళ్తారని కలలో కూడా అనుకోలేదని పలువురు వాపోయారు. ఉదయాన్నే వాట్సాప్ ఫేస్ బుక్ లో కిషన్ రెడ్డి మృతి చెందారన్న వార్త తమను ఎంతగానో కలచివేసిందని పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. తాము ఒక మంచి మిత్రుడిని కోల్పోయామని, అయన మృతి పూడ్చలేనిది వ్యాపారవేత్తలు కళ్లెపు మోహన్ రావు, చొక్కారావు నర్సయ్య, నామ లక్ష్మణ్ రావులు వాపోయారు.

**పలువురి పరామర్శ**

కిషన్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు లర్పించి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాజీ ఎంపిపి కందుల ఆదిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కంకణాల విజయా రెడ్డి భగవాన్ రెడ్డి, కంకణాల వెంకట్రామ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, పూసల ప్రభావతి రెడ్డి, ఐరెడ్డి భాస్కర్ రెడ్డి, కొత్త అశోక్ రెడ్డి, పోలాడి రామారావు, టెట్రా ముచ్చ నారాయణ రెడ్డి, దొనకొండ నిర్మల-సత్యనారాయణ రెడ్డి, దొనకొండ రమణా రెడ్డి, దొనకొండ ప్రభాకర్ రెడ్డి, మంచికట్ల వెంకటరాజం, గూడూరి స్వామి రెడ్డి, గంగాడి కృష్ణా రెడ్డి, గుప్త, కటకం శ్రీనివాస్, సబ్బని రవీందర్, పాలడుగు పుల్లయ్య, గూడూరి రామ్ రెడ్డి, పోల్సాని రామారావు, విశ్రాంత కెడిసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎర్రం నారాయణ రెడ్డి, పత్తి రామ్ రెడ్డి, బృందావన్ దాబా పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ వంగల వేమా రెడ్డి, మాజీ ఎంపిటిసి కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, పత్తి సత్యనారాయణరెడ్డి, జబ్బార్, రావుల రాజలింగా రెడ్డి, రహీమోద్దీన్, బోయినపల్లి వెంకటేశ్వర్ రావు, రంగా రెడ్డి,నిరంజన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గుప్త సేట్,కౌన్సిలర్లు వెన్నంపల్లి కిషన్,ముక్క రమేష్, నాయి నేని తిరుపతి రావు, మాజీ కమలాపూర్ మాజీ జెడ్పిటిసి నవీన్, మంద సమ్మి రెడ్డి,సదాశివ రెడ్డి,రిటైర్డ్ టీచర్ కనుక య్య,రెడ్డి శోభా సత్యనారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి శిక్షణలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్గా అట్ల శ్రీనివాస్ రెడ్డి



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 08 :** రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూరు లో నిర్వహించిన కెరియర్స్ ఇన్ వోకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్ప్రినర్షిప్ ముగింపు శిక్షణ కార్యక్రమంలో రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూర్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ప్రాంతీయ విద్యా సంస్థ మైసూరు లో ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన కెరియర్స్ ఇన్ వోకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్ప్రినర్షిప్ ఫర్ స్కూల్ కౌన్సిలర్స్ అనే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రద్యుమ్న కుమార్ శెట్టి చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో వృత్తి విద్య మరియు వ్యాపారా భివృద్ధి పట్ల మరింత స్పష్టతను మెలకువలను తెలుసు కోవడం జరిగింది. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, మరియు ప్రొఫెషనల్ గైడెన్స్ మెరుగుదలకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లక్ష్యాలను పాఠశాల స్థాయిలో అమలు చేయడానికి ఇలాంటి శిక్షణలు ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తాయి అని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ నుండి ఎస్సీఆర్టీ ఫ్యాకల్టీ సభ్యులు డా. సిహెచ్. భరణి కుమార్, రిసోర్స్ పర్సన్ లు డా. శ్రీధర్, డా. కందాల రామయ్య, చిదురాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డా. దీపక్ ప్రధాన్, ప్రోగ్రామ్ డైరెక్టర్ మరియు జాయింట్ డైరెక్టర్, డా. సంగమేశ్వర, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పరుల్ సింగ్ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్సీఈఆర్టీ మరియు డా. ప్రపోల్ చంద్ర రిజిస్ట్రార్, చాణక్య యూనివర్సిటీ తదితరులు అట్ల శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

# చిన్నారుల మధ్య సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చురకలు విలేఖరి, కరీంనగర్, నవంబర్, 08 :** తీగలగుట్టపల్లిలో వినూత్నంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకుడు లి2వ డివిజన్ ఇంచార్జ్ (పాత 1వ) కోలగాని అనిల్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఒక కాంగ్రెస్ నాయకుడు వినూత్నంగా నిర్వహించారు. చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొలగాని అనిల్ చిన్నారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్డేవేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోలగాని అనిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్నమహానేత రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు.సంపూర్ణ ఆయురారోగ్యాలతో రాష్ట్ర అభివృద్ధికి రేవంత్ రెడ్డి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, నరేష్, వెంకటేష్,రాజు,కుమార్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవిత ఉపకరణాల దీర్ఘకాల మన్నికకు రాగి దోహదం

**చురకలు ప్రతినిధి,హనుమకొండ, నవంబర్ 08 :** ఒక ఇంట్లోకి అడుగు పెడితే,అందరికీ సుపరిచితమైన పరికరాలు కనిపిస్తాయి.సున్నితంగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్, మూలలో నడుస్తున్న ఫ్రిజ్, వారానికొకసారి పని కో సం సిద్ధంగా ఉన్న వాషింగ్ మెషీన్, లేదా వేడిని తట్టుకుంటూ ఉండే ఎయిర్ కండిషనర్...ఇవే ఆధునిక జీవితానికి వెన్నెముక. మనం వీటిపై ప్రతిరోజూ ఆధారపడతాం, కానీ వీటిలో కొన్ని ఎందుకు ఎక్కు వకాలం పనిచేస్తాయో..లేదా ఎందుకు త్వరగా చెడిపోతాయో అని మనం అరుదుగా ఆలోచిస్తాం.చాలా మంది వినియోగదారు లు ధర ఆధారంగా ఇంట్లో వాడే విద్యుత్ ఉపకరణాలను ఎంచుకుంటారు. తక్కువ ధరలో ఉత్తమమైనదాన్ని తీసుకోవడం సహజమే. కానీ ఒక ఉపకారణ అసలు విలువ దాని ప్రారంభ ధరలో కాకుండా, అది ఎంతకాలం పనిచేస్తుందో, ఎంత విద్యుత్ వాడుతుందో, ఎంత తర చుగా దాన్ని మరమ్మతు చేయాల్సి వస్తుందో అనేదానిలో ఉంటుంది. మొదట చవకగా కనిపించే పరికరం, తరచుగా మరమ్మత్తుల వల్లో లేదా విద్యుత్ బిల్లు పెరిగినప్పుడు, అత్యంత ఖరీదైనదిగా మారిపో తుంది. ఈ యంత్రాల లోపల, వాటి పనితీరు, ఆయుష్షును నిర్ణ యించే ఒక దాగిన పదార్థం ఉంది. అదే రాగి, మనకు కనిపించకపో యినా, ఇది ఫ్యాన్లు, పంపులు, కంప్రెసర్లు నడిపే మోటార్లలో చుట్టు కుని ఉంటుంది. నిజానికి రాగి మన ఇళ్లలో నిశ్శబ్దంగా పని చేసే హీరోలాంటిదని చెప్పవచ్చు. అందువల్ల మన ప్రాంతంలో వేడి, తేమ వాతావరణంలో కూడా పరికరాలు సుస్థిరంగా పనిచేస్తాయి. యంత్రాలు ఎక్కువకాలం పనిచేస్తే, కుటుంబాలు వాటి మరమ్మతు లకూ, మార్పులకూ తక్కువ ఖర్చు చేస్తారు, అలాగే వ్యర్థాలు కూడా తక్కువగా చెత్తమైదానాల్లో చేరతాయి. పరికరాల దీర్ఘాయుష్షు కేవలం సౌకర్యం గురించే కాదు.. ఇది పర్యావరణంపై ప్రభావాన్ని కూడా తగ్గి స్తుందని చెప్పవచ్చు. ఎక్కువకాలం పనిచేసే యం త్రాలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిస్తాయి, కొత్త ముడిసరుకులపై డి మాండ్ను తగ్గి స్తాయి. వాటిని రీసైకిల్ చేసే సమయానికి, రాగి వంటి పదార్థాలు తమ నాణ్యత కోల్పోకుండా మళ్లీ వాడుకోవచ్చు. ఇది భారతదేశం వనరులను సమర్థంగా వినియోగించే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేయడంలో సహాయపడుతుంది. కుటుంబాల కోసం, దీర్ఘ కాలం పనిచేసే ఉత్పత్తులను ఎంచుకోవడం అంటే తక్కువ దెబ్బతినే పరికరాలు, తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది.దేశ ప్రగతి కోసం, ఇది తక్కువ వ్యర్థాలు, వనరుల సమర్థవంతమైన వినియోగం, స్థిరమైన జీవన విధానం వైపు దృఢమైన అడుగు అని చెప్పవచ్చు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినిని అభినందించిన కలెక్టర్

చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 08 : విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడం ద్వారా వారు ఉత్తమమైన స్థానాలను స్థిరపడేందుకు అవకాశాలు చాలా ఉంటాయని మరియు సమాజంలో సాధించగలుగుతారని పమేలా సత్పతి,కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్,కరీంనగర్,అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి కళోత్సవ పోటీలకు ఎంపికైన సందర్భంగా వారు అభినందించి మాట్లాడారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అన్ని రంగాలలో అగ్రగామిగా కొనసాగడం చాలా గొప్ప విషయమని మరియు విద్యార్థులకు అన్ని వేళల్లో చేయూతనిస్తున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఇటీవల కాలంలో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడిన కళోత్సవాలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడమే కాకుండా జాతీయస్థాయి పోటీలకు ఎంపికోవడం



చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమగ్రమైన సమాచారాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో బోధనను అందిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు వారికి ఇష్టమైన రంగంలో నిపుణులైన ఉపాధ్యాయులుచే శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు.నిన్నటి రోజున హైదరాబాద్లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కళోత్సవ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి వి.శ్రీనిధి, 9వ తరగతి,పాటల పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని మరియు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చాలా ప్రోత్సాహం లభిస్తుందని మరియు విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల ఆశయానం నెరవేర్చాలని కోరారు.విజేతకు పుష్పగుచ్చాన్ని అందజేసి జాతీయ జాతీయస్థాయిలోనూ ప్రతిభను చాటి గొప్ప విజేతగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించాలి

## -జిల్లా కలెక్టర్‌కు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ లేఖ



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 8 : జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద సర్వే నెంబర్ 138 లో ప్రభుత్వ భూమి దురాక్రమణకు గురైనట్లు వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి తగు చట్ట పరమైన చర్యలు దూరాక్రమణకు గురైతే స్వాధీనపరుచుకోవాలి తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణము కొత్త బస్టాండ్ వద్ద సర్వే నెంబర్ 138 తో పాటుగా,ఇతర సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి దురాక్రమణకు గురైనట్లు అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ స్థలంలో ప్రస్తుతం అనేక రకాలు వ్యాపారాలు,పెట్రోల్ బంక్,బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంబంధిత స్థలం విషయంలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విచారణ జరిపించి, ఇందులో ప్రభుత్వ భూమి దూరాక్రమణకు గురైనట్లయితే,వెంటనే స్వాధీనపరుచుకునే చర్యలు తీసు కోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు రాసిన లేఖలో కోరారు.100 కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అయిన విషయాన్ని ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాయడం జగిత్యాల లో రసవత్తర రాజకీయానికి తెరలేపింది.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చురకలు విలేఖరి : పెగడపల్లి నవంబర్ 08 : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపు మేరకు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇండ్లు, యువతకు ఉద్యోగాలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు లక్షలాది రేషన్ కార్డులు మంజూరు చేసి దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి



మహేష్, తౌటు లావణ్య – గంగాధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, మండల నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, అమిరిశెట్టి మల్లారెడ్డి, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, ముదుగంటి పవన్ రెడ్డి, నీరటి రాజ్ కుమార్, ముంజ మహిపాల్ గౌడ్, ఐలేని వంశీధర్ రావు, దీకొండ మహేందర్, కట్ల శ్రీనివాస్, పన్నాటి నవీన్ కుమార్, శ్రీనివాస్, చాట్ల ప్రశాంత్, సుంకె దుర్గాప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్.కె.అద్వానీ జన్మదిన వేడుకలు



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 8 : మాజీ ఉప ప్రధాని, బిజెపి అగ్రనేత ఎల్.కె. ఆద్వానీ జన్మదిన వేడుకలను శనివారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి వ్యవస్థాపన నాయకుడు ఎల్.కె.అద్వానీ లక్షలాది కార్యకర్తలకు స్ఫూర్తి అని, తన జీవితాన్ని దేశభక్తి, దేశసమగ్రతకు అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కిన పెల్లి కాశీ నాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్, నరేందుల శ్రీనివాస్, వేముల దేవరాజం. మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బాశెట్టి ప్రభాకర్, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, చిలుక రాజన్న, రాయికల్ రామచంద్రం. ఆర్ఎస్ఎస్ వీరన్న, ఎడుముల వెంకటరెడ్డి సిరిపురం గంగారామ్ మల్యాల గంగాధర్, విటల్ గణపతి నరేందర్ రాజు, పెద్దన్న పులి శ్రీధర్, కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గంద్ర ప్రసాద్ రావు, కొండబత్తిని గంగాధర్, నందగిరి నరసయ్య గట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి

## -క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 8 : రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పల్లె పటిమ పీవీ రావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు ,డైరెక్టర్ దుబ్బాక సత్య రెడ్డి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో గుర్తించబడిన రోగులను ఆపరేషన్ కోసం పంపించగా, వారు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేసుకుని ఈరోజు తిరిగి గ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుంది. ఈ కంటి వైద్య శిబిరం ద్వారా అనేకమంది ప్రజలకు మళ్లీ వెలుగునిచ్చే అవకాశం దక్కడం మాకు ఆనందం అని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం మరిన్ని వైద్య శిబిరాలు మరియు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు ఆపరేషన్ చేయించడానికి బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మోలుమూరి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



చురకలు విలేఖరి,పెగడపల్లి నవంబర్08 :

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి పశు వైద్యాధికారి డా. హేమలత మండల ప్రజలను, రైతులను కోరారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని అయితిపల్లి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువైద్య కేంద్రం నిర్వహించి, పశువులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి పశు వైద్యాధికారి డా. హేమలత, వెటర్నరీ అసిస్టెంట్ మతిన్, ఓఎస్ వినీత్, వైద్య సిబ్బంది జానీ, కాంగ్రెస్ నాయకులు ద్యావ వెంకటరెడ్డి, మూల రాంరెడ్డి తడగొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 8 : మండల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని గుండంపల్లి, రేగుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ వైస్ ఛైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోరుపాక శ్రీనివాస్, సీఈఓ పాదం భూమేష్, తదితరులు పాల్గొన్నారు.